క్లుప్తంగా

దేవాలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యేలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, శంకరనారాయణ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని కోటకురుబ వీధిలో చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి బుధవారం ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ భూమిపూజ చేశారు. రూ.75 లక్షల దేవదాయశాఖ నిధులతో ఆలయ జీర్ణోద్ధరణ పూజలు ప్రారంభించారు. ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేలు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాలగుండ్ల మల్లికార్జున, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి, ఎస్పీ బాషా, తొండమాల రవి, దేవర సూర్యనారాయణ, ఖలీల్ అహ్మద్, కోటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి..

కదిరి అర్బన్: మండల పరిధిలోని కాళసముద్రంలో సీజీఎఫ్ నిధులు రూ.1.25 లక్షలతో కోదండరామస్వామి ఆలయ పునఃనిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పురాతనమైన ఆలయం పునఃనిర్మాణం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇంద్రప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రకాష్‌తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కందిలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి: బత్తలపల్లి గ్రామంలో కంది పంట కోత ప్రయోగాలను నిర్వహించినట్లు ఏఎస్‌ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ తెలిపారు. బుధవారం సర్వే నంబర్ 41లో రైతు నాగేశు సాగు చేసిన కంది పంటలో మండల గణాంక శాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ ఆధ్వర్యంలో వీహెచ్‌ఏ హరిప్రియా ప్రయోగాలను నిర్వహించారు. ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా కోఆర్డినేటర్ చంద్రమోహన్ హాజరైనట్లు వారు తెలిపారు.

కురుబ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బండి వెంకటేష్



నియామక పత్రం అందుకుంటున్న వెంకటేష్

ధర్మవరం అర్బన్: కురుబ సంఘం రాష్ట్ర కార్యదర్శి (ఎలెక్షన్ కమిటీ)గా పట్టణానికి చెందిన బండి వెంకటేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండురోజుల క్రితం జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ కురుబ సంఘం సమావేశంలో పట్టణానికి చెందిన బండి వెంకటేష్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. బుధవారం నియామక ఉత్తర్వులు కురుబ సంఘం చైర్మన్ ఈశ్వరయ్య, యువజన సంఘం అధ్యక్షులు లింగ ప్రసాద్ అందించారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళం



నగదు అందజేస్తున్న సుప్రియ

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని పోతుకుంట కొత్త కాలనీ వద్ద ఏర్పాటు చేయనున్న వాల్మీకి విగ్రహ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ బుధవారం రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఎమ్మెల్యే నివాసంలో వాల్మీకి సోదరులకు నగదు అందించారు.

మోకాళ్ల ఆపరేషన్‌కు రూ.50 వేలు..

ధర్మవరం అర్బన్: పట్టణంలోని 22వవార్డుకు చెందిన బండ్ల శ్రీదేవి మోకాళ్ల ఆపరేషన్ కోసం రూ.50 వేలను ఆమె కుమారుడికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సతీమణి కేతిరెడ్డి సుప్రియ బుధవారం సహాయం చేశారు. వార్డు కౌన్సిలర్ కుమారస్వామి పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపనోత్సవం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బత్తల వెంకటరమణ

కదిరి అర్బన్: ఎన్పీ కుంట మండలం కటకం వారిపల్లిలో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. కుమ్మరవాండ్లపల్లి మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ, సీనియర్ నాయకులు బత్తల వెంకటరమణ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ విగ్రహాలు, మౌలిక సదుపాయాల కల్పనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ. 3 లక్షలు ఇచ్చిన విషయం తెలిసిందే.

ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు



సంక్షేమ బోర్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి



పుట్టపర్తి అర్బన్: జగనన్న కిట్లతో వైఎస్సార్ సీపీ నాయకులు, వలంటీర్లు

ఎన్పీకుంట: జగనన్న అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లోనూ వెలుగులు విరజిమ్ముతున్నాయని, అందుకే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పిలుపునిచ్చారు. మరికొమ్మదిన్ని సచివాలయంలో బుధవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సచివాలయంలో జరిగిన అభివృద్ధి, అమలు పరిచిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును నాయకులు, అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలో సుమారు రూ.16.82 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమయ్యాయన్నారు. అదే విధంగా అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్, ఎంపీటీసీ కొత్తరంగారెడ్డి, స్థానిక సర్పంచ్ రంగాని భారతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఉపసర్పంచ్ రెడ్డప్పరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, బయారెడ్డి, క్రిష్ణారెడ్డి, గ్రామ కన్వీనర్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, తిరుమలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మీ, వైస్ చైర్మన్ వేముల జయరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 15వ వార్డులో బుధవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.17.76 కోట్లు వెచ్చించిన నిధుల పట్టిక బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ నాయకుల ఇళ్లకు కూడా సంక్షేమ పథకాలు అందించామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, కుండా చౌడయ్య, కేతా లోకేష్, వార్డు ఇన్‌చార్జ్‌లు కుండా మీనాక్షయ్య, కాచర్ల అంజి, చాంద్‌బాషా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌తోనే అన్ని వర్గాల అభ్యున్నతి

పుట్టపర్తి: అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు అందాలంటే 'మళ్లీ జగనే కావాలి, రావాలి' అని ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సర్పంచ్ నాగమణి, మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డిలు బుధవారం బుక్కపట్నం మండలం కొత్తకోటలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ మాజీ అధ్యక్షుడు కొత్తకోట కేశప్ప, పార్టీ సీనియర్ నాయకుడు కిష్టయ్య, డీలర్ రఘు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈతోడులో..

తనకల్లు: మండల పరిధిలోని ఈతోడు గ్రామ సచివాలయంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు పెట్టిన రూ. 20 కోట్ల వివరాలకు సంబంధించిన డిస్ ప్లే బోర్డు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర, కార్యదర్శి రాజశ్రీ, వీఆర్వో మహేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమాన్ని వివరించండి

గాండ్లపెంట: గృహసారథులు, వలంటీర్లు ప్రతి గడపకూ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలని మండల కన్వీనర్ గజ్జలరవీంద్రారెడ్డి కోరారు. మండల పరిధిలోని వేపరాల గ్రామ సచివాలయంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, మాజీ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సచివాలయ కన్వీనర్ గజ్జల లోకేశ్వరరెడ్డి, గృహసారథులు నాగార్జునరెడ్డి, రమణానాయక్, మండల ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, పార్టీ నాయకులు జీఎస్ ఫకృద్దీన్, ఉత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

కుణుతూరులో..

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని కుణుతూరు గ్రామంలో బుధవారం వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. కిట్లు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ రమాదేవి, వైస్ ఎంపీపీ పాటిల్ కృష్ణారెడ్డి, సర్పంచ్ సత్యమయ్య, మండల కన్వీనర్ నులకరామయ్య, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దొరిగిల్లులో..

ముదిగుబ్బ: మండల పరిధిలోని దొరిగిల్లు గ్రామంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్' జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఎంపీపీ ఆదినారాయణ, కన్వీనర్ సీవీ నారాయణరెడ్డి, మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, భాస్కర్, మునిచంద్రా, సేవేనాయక్, వెంగల్‌రెడ్డి తదితరులున్నారు.

సీఎం జగన్‌తోనే పేదలకు భరోసా

తాడిమర్రి: సీఎం జగన్‌తోనే పేదలకు భరోసా లభిస్తుందని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఏబీ.ఓబిరెడ్డి పేర్కొన్నారు. ఎం.అగ్రహారం గ్రామంలో బుధవారం ఆయన ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ అల్లే సాయినాథ్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులుతో కలిసి 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు రోజామణి, వెంకటనారాయణ రెడ్డి, నాయకులు హనుమంతరెడ్డి, రాజేంద్ర ప్రసాద్, సన్నప్పయ్య, హరి, శివయ్య, రాజశేఖర్, మరవపల్లి తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, జగదానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే బడుగులకు న్యాయం

రామగిరి: వైఎస్సార్ సీపీతోనే బడుగులకు సమన్యాయం జరుగుతోందని పార్టీ మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి, సర్పంచ్ మీనుగ నాగరాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నసనకోట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు ముత్యాలు, నాయకులు జేష్ఠ రామయ్య, రామలింగారెడ్డి, జె.ముత్యాలు, రాములయ్య, భాస్కర్‌రెడ్డి, సూర్యం, అధ్యక్ష నారాయణ, బిస్మిల్లా, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

పులగంపల్లిలో..

నల్లమాడ: మండలంలోని పులగంపల్లి గ్రామ సచివాలయంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, వైస్ ఎంపీపీ-1, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే. సూర్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సచివాలయం పరిధిలో నాలుగేన్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన శిలాఫలకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ కే. రవిచంద్రారెడ్డి, ఎంపీటీసీ మహబూబ్ బాషా, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి గడపలో సాయం వివరించండి

ఓడీచెరువు: కార్యకర్తలు, వలంటీర్లు ప్రతి గడపకూ వెళ్లి ఆ కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో అందిన సాయం గురించి వివరించాలని ఎంపీపీ పర్వీన్ బాను తెలిపారు. మండలంలోని టీ.కుంట్లపల్లి పంచాయతీలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో రూ. 38.55 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందని కన్వీనర్ రాజు నాయుడు పేర్కొన్నారు. సర్పంచు శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ సూర్యప్రకాశ్, సచివాలయ కన్వీనర్ చంద్రమౌళి, ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నల్లచెరువు: జగనన్న పాలనలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి అన్నారు. (ఎం.అగ్రహారం) చెవిటివారిపల్లి గ్రామాల సచివాలయంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్, నాయకులు సానేహరినాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రఫి, డైరెక్టర్ ఆదిమూర్తి, మల్లిరెడ్డి తదితరులున్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదిద్దాం

తలుపుల: మండలంలోని నూతనకాల్వ గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్పంచ్‌లు షేక్షావలి, పెద్దినాయుడు ఆధ్వర్యంలో ఎంపీపీ రఫినాయక్, కన్వీనర్ పయాజ్ అహమ్మద్ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎగురవేశారు. సంక్షేమ సారథిని మరోసారి ఆశీర్వదిద్దామన్నారు. అనంతరం జగనన్న కిట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, ఈఓపీఆర్డీ శకుంతల, శ్రీనివాసులురెడ్డి, వలి ఉన్నారు.

అర్హులందరికీ సంక్షేమం

బత్తలపల్లి: అర్హత ఆధారంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఓబుళాపురం గ్రామ సచివాలయంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచు బండి సరస్వతమ్మ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఓబుళాపురం పంచాయతీ గ్రామాలకు రూ.24,16,83,279 వలంటీర్లు ద్వారా అందజేశారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బండి రమణమ్మ, సర్పంచులు చల్లా కరుణాకర్‌నాయుడు, చెడిపోతుల గోపాల్, మాజీ సర్పంచు కప్పల నారాయణస్వామి, నాయకులు నాగన్న, బండి వీరనారప్ప, తదితరులు పాల్గొన్నారు.



ముదిగుబ్బ: సంక్షేమ బోర్డు ఆవిష్కరించిన దృశ్యం



రామగిరి మండలం నసనకోటలో..



బుక్కపట్నం మండలం కొత్తకోటలో..



గాండ్లపెంట మండలం వేపరాలలో..

నిడిమామిడికి రూ.34.27 కోట్ల లబ్ధి

పుట్టపర్తి అర్బన్: పుట్టపర్తి మండలం నిడిమామిడిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సచివాలయం వద్ద గ్రామస్తులతో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం నిడిమామిడి సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఏకంగా రూ.34.27 కోట్ల లబ్ధిని చేకూర్చిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, నాయకులు రామచంద్రారెడ్డి, నంజిరెడ్డి, బాలు, చంద్రశేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, కృష్ణానాయక్, సునంద, కృష్ణారెడ్డి, శేషాద్రిరెడ్డి తదితరులు ఉన్నారు.

క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలి

తనకల్లు: 'ఆడుదాం-ఆంధ్ర'లో భాగంగా గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలని ఎంపీడీఓ పూల నరసింహులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఆడుదాం-ఆంధ్రలో భాగంగా ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 15 ఏళ్లు నిండి క్రీడా పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు వచ్చే నెల 13 లోపు వివరాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. డిసెంబర్ 15 నుంచి గ్రామస్థాయిలో పోటీలను నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 కళ్యాణీ, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

పుట్టపర్తి: 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ గోపాల్‌నాయక్, హెచ్‌ఎం జగదీశ్ అన్నారు. బుధవారం బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలలో పీడీల ఆధ్వర్యంలో వలంటీర్లకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పీడీలు వెంకటేష్, రమేశ్, నాగదీపిక, స్వర్ణలత తదితరులున్నారు.

'ఆడుదాం ఆంధ్ర'పై సమావేశం

కదిరి అర్బన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ అంజనప్ప ఆధ్వర్యంలో 'ఆడుదాం ఆంధ్ర'పై మండలంలో పీఈటీ, పీడీ, స్పోర్ట్స్ వలంటీర్లతో సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారులు చెన్నక్రిష్ణ,ఓబుల్‌రెడ్డి తదితరులున్నారు.

నల్లచెరువులో..

నల్లచెరువు: స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్ర'పై బుధవారం వలంటీర్లు, పీడీలు, సచివాలయ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ తిరుపాల్ నాయక్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కనగానపల్లి: డిసెంబర్ 15 నుంచి ప్రారంభం కానున్న 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలపై వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గ్రామ వలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలమ్మ, ఎంఈఓ అరుణమ్మ, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు

ధర్మవరం అర్బన్: అర్హులందరికీ ఓటు హక్కు కల్పిస్తామని ఆర్డీఓ రమేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, వెంటనే విచారించి తప్పుడు జాబితా తయారు చేసిన బీఎల్‌ఓలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్ల సర్వే పకడ్బందీగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ హంపయ్య, సీఎస్‌డీటీ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

మరింతగా రాణించాలి

బత్తలపల్లి: క్రీడల్లో భవిష్యత్‌లో మరింత ఎత్తుకు ఎదగాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు అన్నారు. రష్యా రాజధాని మాస్కోలో జరిగిన ప్రపంచ రెజ్లింగ్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో ఉమాదేవి రజత పతకం సాధించడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సన్మానించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ, ఎంపీడీఓ సాయిమనోహర్, వైస్ ఎంపీపీలు సాకే పార్వతి, గజ్జెల వెంగళరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓలు సుధాకర్‌నాయక్, చాముండేశ్వరి, వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఉమాదేవి తల్లిదండ్రులు నారాయణస్వామి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక నిధులతో పట్టణాభివృద్ధి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి



హాజరైన కౌన్సిలర్లు

ధర్మవరం: పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని, రూ. కోట్ల ప్రత్యేక నిధులతో సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, బ్రహ్మయ్య, గజ్జల శివ తదితరులు తమ వార్డుల్లోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. కొత్తపేటలో కార్మికులకు పనిముట్లు పూర్తిదశలో లేవని, తెప్పించాలన్నారు. ఖాళీ స్థలాలు,నూతనంగా నిర్మించిన భవనాల వద్ద పన్నులు వసూలు చేయలేదని తెలిపారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు చొరవ చూపి మున్సిపల్ ఆదాయాన్ని పెంచాలన్నారు. పలు ప్రాంతాల్లో మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, ఆ స్థలాలను గుర్తించి కంచెవేసే ఏర్పాటు చేయాలని తెలిపారు. బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్నులు వసూలు చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ స్థలాలకు కంచె వేసేలా చూస్తామని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరైన అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు



మాట్లాడుతున్న ఎంపీపీ బగ్గిరి త్రివేణి

బత్తలపల్లి: మండల సర్వసభ్య సమావేశానికి రాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలని ఎంపీడీఓకు ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడీఓ సాయిమనోహర్ ఏదో ఒక లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని, ఈ సమావేశంలో 'మన ఊరు, మన వ్యర్థాలు, మన భవిష్యత్తు' అంటూ ఒక లక్ష్యం తీసుకున్నారని, అమలు చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జగనన్న ఇళ్లు నిర్మించుకోని వారిని గుర్తించి ఎందుకు తొలగించకూడదో నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. బత్తలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు టీసీలు, మార్కుల జాబితాల కోసం వెళ్తే హెచ్‌ఎం డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చర్యలు తీసుకోవాలని ఎంఈఓ సుధాకర్‌నాయక్‌కు సూచించారు. అంతకు ముందు కార్యాలయ అటెండర్ బి.వలి అనారోగ్యంతో మృతి చెందడంతో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లో 41 మంది కార్మికులను క్షేమంగా బయటకు తీసుకురావడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు గజ్జెల వెంగళరెడ్డి, సాకే పార్వతి, ఏఎస్‌ఓ డాక్టర్ లక్ష్మీనరసింహశర్మ, సర్పంచులు సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు, అక్కిం దామోదర్, చెడిపోతుల గోపాల్, పద్మావతి, ప్రభాకరరెడ్డి తదితరులున్నారు.

నేడు రామగిరిలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పర్యటన

రామగిరి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ కర్రా హనుమంతరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నసనకోటలో ఆర్బీకే భవనాన్ని ప్రారంభించిన అనంతరం దుబ్బార్లపల్లి, పేరూరులో ఆర్బీకే భవనాలను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొనాలని కోరారు.

మారిన గ్రామీణ రహదారుల రూపురేఖలు

ఎన్పీకుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గ్రామీణ ప్రాంత రహదారుల రూపురేఖలు మారిపోయాయని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మరికొమ్మదిన్ని పంచాయతీ నల్లగుట్టపల్లి గ్రామానికి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రహదారికి నోచుకోని నల్లగుట్టపల్లికి సుమారు రూ.66 లక్షల ఏపీఆర్ఆర్పీ నిధులతో చక్కటి మన్నిక కలిగిన సీసీ రోడ్డును ఏర్పాటు చేశామన్నారు. గతంలో 104, 108 వాహనాలు వెళ్లడానికి కూడా వీలు లేని మారుమూల పల్లెలకు సైతం చక్కటి రహదారులు నిర్మించామని తెలిపారు. నల్లగుట్టపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను దుశ్శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటెరాము, మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, బీసీసెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, మైనారిటీ నాయకులు షామీర్‌బాషా, అల్లాబక్షు, ఇమామ్‌సాబ్, డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్ల ధర్నా

కదిరి టౌన్: మున్సిపల్ పబ్లిక్ హెల్త్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు సీవీ క్రిష్ణమూరి మాట్లాడుతూ యూనిఫాం, కొబ్బరినూనె, వర్కర్స్ పనిముట్లు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ హరిబాబుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత నిర్మూలన దినోత్సవం

ముదిగుబ్బ: మండల కేంద్రంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో బుధవారం రక్తహీనత నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో రక్తహీనత నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ విజయకుమారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చట్ట వ్యతిరేక పనులను ఉపేక్షించొద్దు

అమడగూరు: చట్ట వ్యతిరేక పనులను ఉపేక్షించొద్దని డీఎస్పీ వాసుదేవన్ ఆదేశించారు. బుధవారం ఆయన అమడగూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ బలరామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయండి

రామగిరి: హిందూపురంలోని సప్తగిరి కళాశాలలో డిసెంబర్ 3న యూటీఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు శివయ్య, వినయ్ కుమార్‌రెడ్డి, సురేష్, శివారెడ్డి, లక్ష్మీనారాయణ, అన్సర్ తదితరులున్నారు.

మౌలిక వసతులు కల్పించండి

పుట్టపర్తి అర్బన్: హిందూపురం ఆటోనగర్‌లో మౌలిక వసతులు కల్పించి ఆదుకోవాలని ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డికి ఆటోనగర్ వాసులు విన్నవించారు. బుధవారం మెట్టు గోవిందరెడ్డి పుట్టపర్తి కలెక్టరేట్‌కు విచ్చేయడంతో ఆటోనగర్ వాసులు మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ సమక్షంలో వినతి పత్రం అందజేశారు.

ఉర్దూ పాఠశాల తనిఖీ

నల్లమాడ: మండలంలోని పులగంపల్లి ఉర్దూ పాఠశాలను బుధవారం ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి తనిఖీ చేశారు. తరగతి గది, వంట గదిని పరిశీలించారు. విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అంటూ విద్యార్థులతో ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి ఎంపీపీ మధ్యాహ్నం భోజనం ఆరగించారు. వంట గది పాడైపోయిందని ఉపాధ్యాయులు ఎంపీపీ దృష్టికి తెచ్చారు. ఎంపీటీసీ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

వలంటీర్లకు శిక్షణ

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంపై వలంటీర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఎంపీడీఓ గంగావతి, ఎంఈఓ మున్వర్ బాషా ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపికపై సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓబుళమ్మ, పలువురు పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.